విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన **తేది.02.10.2019.**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు పోలీస్ కమీషనర్ గారి ఎదుట హాజరు అయిన అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ కుమారుడు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీ కోడెల శివప్రసాద్, కుమారుడు కోడెల శివరామ కృష్ణపై నరసరావుపేట పరిసర పోలీస్‌స్టేషన్ పరిధిలలో అనగా నరసరావుపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 కేసులు నమోదు కావడంతో, ఇతనిపై ఉన్నటువంటి ఈ ఐదు కేసులకు హైకోర్టులో బెయిల్ కొరకు అర్జీ పెట్టుకొనగా, మేజిస్ట్రేట్ గారు బెయిల్‌పై అతన్ని విడుదల చేస్తూ వారంలో సోమ, బుద, మరియు శని వారాలలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌వారి కార్యాలయంలో హాజరు కావలసినదిగాను తెలుపుతూ నిబంధనలతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసినదే మరియు విజయవాడ నగర పోలీసు కమీషనరేట్ పరిధిలో నివసించాలని నిర్దేశించినది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టువారి ఉత్తర్వుల మేరకు ది. 02. 10. 2019న కోడెల శివరామ కృష్ణ, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ముందు హాజరు అవ్వడం జరిగింది.

---××---